అడల్ట్స్ ఓన్లీ కథ A

# గోరుమెచ్చని చంద్రుడు

యం.డి. యస్దాన్

''అదేమిటండీ శ్రీపతిగారూ! అలా అంటారు? అబ్బాయి ఉత్తముడండీ, వాళ్ళది చాలా మంచి కుటుంబం. అబ్బాయి మంచి ఉద్యోగంలో వున్నాడు. మీ అమ్మాయి జాతకం కూడా అబ్బాయి జాతకంతో దివ్యంగా కలిసిపోయింది. మరి మీరు కూడా అబ్బాయి గురించీ వాళ్ళ కుటుంబం గురించీ విచారించారుగా? అయినా ఈ సంబంధం గురించి ఎందుకు సంకోచిస్తున్నారు మీరు?'' అడిగారు పేరయ్యగారు.

''అన్నీ విచారించానండీ! అంతా బాగానే వుంది కానీ..'' అంటూ ఆగారు శ్రీపతిగారు.

''సంకోచిస్తారెందుకూ? చెప్పండీ. అబ్బాయి గురించి ఎవరన్నా చెడుగా చెప్పారా?''

''కాదనుకోండీ అబ్బాయికి కోపం ఎక్కువట. ఆ విషయంలోనే నేను వెనకడుగు వేస్తున్నాను.''

ఆ మాటతో పేరయ్యగారు పెద్దగా నవ్వారు 'ఇదీ ఒక కారణమేనా?' అన్నట్టు.

''చీటికీమాటికీ కోప్పడే వాళ్ళంటే మా అమ్మాయికి మహా చిరాకు. అనకూడదు కానీ దానికి కూడా కాస్త కోపం ఎక్కువే. ఇక ఈ ఇద్దరు ఒకటైతే ఇద్దరి కోపావేశాల వల్లా వీళ్ళ కాపురం ఏమవుతుందోననీ మా భయం''

''ఉష్ణం ఉష్ణేన శీతలం; అన్నారండీ మన పెద్ద వాళ్ళు. అయినా నిప్పును ఉప్పుతో జత కలిపేందుకు చిటపటల గురించి భయపడాలి కానీ నిప్పును నిప్పుతో కలిపేందుకు సంకోచం దేనికండీ! నా మాట వినీ మీరు ఒప్పుకోండి''

అలా పేరయ్యగారు ధైర్యం చెప్పడంతో, శ్రీపతిగారు కుందనపు బొమ్మలాంటి తన కూతురు చందన పెళ్లి, మన్మథుడి తమ్ముడులాంటి అభిరూప్‌తో జరిపించారు.

పెళ్లైతే చేసేశారుకానీ ఆ ఇద్దరి మనస్తత్వాలు ఎలా కలుస్తాయో ఆ పరిణామాలు ఎలా వుంటాయోననీ ఆందోళనగానే వున్నారు శ్రీపతి దంపతులు.

కూతుర్ని సౌమ్యంగానే కోపం తగ్గించుకొమ్మని బ్రతిమాలి మరీ కార్యం గదిలోకి పంపించింది చందన తల్లి అన్నపూర్ణ.

గదిలోకి మెల్లగా అడుగుపెట్టింది చందన. అప్పటికే అభిరూప్ ఆ గదిలో అసహనంగా అటూ ఇటూ తిరుగుతున్నాడు.

మన్మథుడికే మైకం వచ్చేటంత అందంగా వున్న చందనను చూసి కాస్తయినా చలించకుండా ''ఏమిటే యింత ఆలస్యం? నేను ఎప్పటి నుంచి ఇలా కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నానో తెలుసా? కాస్తయినా టైమ్ సెన్స్ వుండదు మీ ఆడవాళ్ళకు. అద్దం ముందు నిలబడ్డారంటే లోకాన్నే మరచిపోతారు'' కోపంగా అన్నాడు.


ఆమె చివ్వున తలెత్తి అంతే కోపంగా అతని వైపు చూసింది.

''ఏమిటా చూపు? కొడతావా? తలుపేసి ఇలా రా'' విసురుగా పిలిచాడు.

''నువ్వే వచ్చి వేసుకో'' తనూ అంతే విసురుగా జవాబిచ్చింది.

''వేసుకోనా! మొగుడని కూడా చూడకుండా నన్ను ఏకవచనంతో పిలుస్తావా?'' రోషంగా అన్నాడు.

''పెళ్లామని నువ్వు నన్ను మర్యాదగా పలకరిం



చావా?'' సీరియస్‌గా అడిగింది.

''నేను మగాడ్నీ''

''అయితే?''

''నువ్వు నాకు గౌరవం ఇవ్వాలి''

''అదే మాట నేనూ అంటున్నాను''

''సరే! ఫస్ట్‌నైట్ ఈ ఆర్గ్యుమెంట్ ఎందుకు కానీ తలుపు నేనే వేస్తాను. నువ్వు మాత్రం నాకు సారీ చెప్పాలి''

ఆమె మౌనంగా వుంది. అతనెళ్లి తలుపేసీ ''వూ! సారీ చెప్పు అన్నాడు''

''నేను చెప్పను. అయినా మీ మగవాళ్లలాగా మేము ఒక పాంటు తొడుక్కుని వచ్చేసే పనైతే మేము మీకంటే ముందే రెడీ అయిపోగలము''

''ఏం! చీర కట్టుకోవడమంటే అంత పెద్ద పనా? దానికోసం గంటల తరబడి మీకోసం నిరీక్షించాలా?'' వెటకారంగా అన్నాడు.

ఆమెకు కోపం నషాళానికి అంటింది.

''ఆరు కుచ్చిళ్ళ చీర చుట్టుకుని వచ్చేదానికి పెద్ద బిల్డప్పు'' వ్యంగ్యంగా అన్నాడు.

''చీరను చుట్టుకోరు, కట్టుకుంటారు. అసలు కుచ్చిళ్లను సెట్ చేయడం ఎంత కష్టమో మీ మగాళ్ళకేం తెలుసు?''



''పెద్ద గొప్పేలే! రెండు నిమిషాల్లో నాలుగు సార్లు విప్పి మరీ కట్టుకోవచ్చు''

''విప్పినంత ఈజీ కాదు కట్టుకోవడం. దమ్ముంటే ఒకసారి కట్టి చూపించండి'' రోషంగా చెప్పింది.

''నాతోనే ఛాలెంజా?..సరే అయితే చీరనివ్వు నీ కళ్ళముందే నిమిషంలో కట్టి చూపిస్తాను''

ఆమె విసురుగా తలుపు తీయబోయింది. అతను ఆమెకు అడ్డుపడి-

''ఎందుకు తలుపు తీస్తున్నావు! పందెం మొదలెట్టక ముందే ఓడిపోయావా?''

''కాదు! అమ్మను అడిగి చీర తెస్తాను''

''అలా బాగోదు కానీ, నీ చీర వుందిగా అదే ఇవ్వు''

''అబ్బో ఆశే! నువ్వు కట్టుకోవడం నేర్చుకునే దాకా నేను విప్పను'' బెట్టుగా చెప్పింది.

అతను నిర్లక్ష్యంగా నవ్వి- ''చీర కట్టుకోవడం కూడా నేర్చుకోవాలా? చీర కట్టుకోవడం, నెయిల్ పాలీష్ పెట్టుకోవడం, వడియాలు పెట్టడం ఇవన్నీ విద్యలే?..ఏదన్నా యూనివర్సిటీకి చెప్పకూడదూ కొత్త కోర్సులని వీటిల్ని ప్రవేశపెడతారు'' హేళనగా అన్నాడు.

అతని హేళనకు ఆమె కోపం కట్టలు తెంచుకుంది. చీర విసురుగా లాగి అతని ముఖం మీదకు విసిరి కొట్టింది.

అతను చీర మొదలందుకుని అరగంటపాటు ఆపసోపాలు పడీ వల్ల కాక ఆ చీర వుండగా కాళ్ళకు అడ్డొచ్చి బ్యాలన్స్ కుదరకా దబ్బున క్రిందపడ్డాడు.

అతని అవస్థ చూసి ఆమెకు నవ్వాగలేదు. పడీ పడీ నవ్వింది.

అతను బిక్కముఖంతో లేచి నిలబడీ ''మరీ అంతగా నవ్వకు, పడ్డవాడు చెడ్డవాడు కాదు. ఓటమే విజయానికి తొలిమెట్టు. రేపు ఈ టైము కంతా నువ్వు కుళ్ళుకునేలా చీరకట్టి చూపిస్తాను'' అంటూ అప్పుడు చూశాడు ఆమెను పరిశీలనగా.

ఆ రూపం అతని నిగ్రహానికి పరీక్ష పెడుతుంటే ఇక ఆగలేక ఆమెను సమీపించి ఆమె లేత నడుమును పట్టుకోబోయాడు.

ఇలాంటిదేదో జరగబోతుందని ముందే వూహించి అలర్ట్‌గా వున్న ఆమె, అతని ప్రయత్నం ఫలించకుండా తప్పించుకుంటూ ఒక్క ఉదుటున అతన్ని వెనక్కి నెట్టింది.

అతను తూలి మంచం మీద అడ్డంగా పడ్డాడు. ఆమె కిలకిలా నవ్వింది.

''ఇది అన్యాయం'' నీరసంగా చెప్పాడు.

ఆమె అల్లరిగా నవ్వుతూ కుప్పగా పడివున్న చీర నందుకుని కట్టుకుంటుంటే, అతను మంచం మీద నుంచి లేచి మళ్ళీ ఆమెను సమీపించబోయీ, ఆమె అతని వైపు కోపంగా చూసేసరికీ ఇందాకటి సంఘర్షణ గుర్తొచ్చి ఒక అడుగు వెనక్కి వేసి ఆమె వైపు బేలగా చూస్తూ-

''ప్లీజ్! ఒక్కసారి టచ్ చేయనీయవా?'' దీనంగా అడిగాడు.

''నథింగ్ డూయింగ్. అందితే జుట్టు, అందకపోతే కాళ్ళు. మగబుద్ధి పోనిచ్చుకున్నావు కాదు'' పైటను విసురుగా వేసుకుంటూ చెప్పింది. అతనికి మళ్లీ కోపం వచ్చింది. ప్రయత్నం మీద నిగ్రహించుకున్నాడు.

ఆమె చీర కుచ్చిళ్ళను అలవోకగా మడత పెడు

## ప్రశంసలజల్లు

ఇప్పుడు మన సినిమాలు అంతర్జాతీయంగా అందరిదృష్టినీ ఆకర్షిస్తున్నాయి. అందుకే సినిమా నిర్మాణంలో ఎలాంటి రాజీకి అవకాశం ఇవ్వడంలేదు. జనాషీన్ చిత్రంలో సెలీనా జైట్లీ నటన కంటే ఆమె వేసుకున్న బికినీలే ఎక్కువ సంచలనం రేపాయి. ఈ విషయం గురించే అడిగితే 'అవును. నేను నటించబోయే సినిమాలు కేవలం భారతీయులతో పాటు విదేశీయులు కూడా చూస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలు నా సినిమాలో ఉన్నాయి. చూసేవారి దృష్టిని బట్టి ఏదైనా ఆదారపడి ఉంటుంది. సినిమాని ఎంటర్‌టైన్‌మెంట్ కోసం చూడాలి. అంతేగానీ ఇష్టం వచ్చినట్టు విమర్శించకూడదు. అన్నట్టు నా నటనకు హాలీ బెర్రీ ప్రశంసలు కూడా లభించాయి' అంటూ ఉత్సాహంగా చెబుతోంది సెలీనాజైట్లీ.

భర్త వైపు వింతగా చూసిందామె. అతను ఒడుపుగా ఆమె చీరను లాగేసి తను తెచ్చిన లెమన్ గ్రీన్ శారీనీ ఆమెకు చుట్టీ, కుచ్చిళ్ళను శ్రద్ధగా కూర్చి ఆమె బొడ్లో దోపాడు. అతని చిలిపి చర్యకు ఆమెలో ప్రతిచర్య కలిగి చిన్న జర్క్‌తో అతని భుజాన్ని పట్టుకుని అతని కళ్ళల్లోకి మత్తుగా చూసింది.

అతను పైటను ఆమె ఎదమీద అపురూపంగా వేసి గర్వంగా ఆమె వైపు చూశాడు.

ఆమె అతని చొక్కా కాలర్ పట్టుకుని ''ఎక్కడ నేర్చుకున్నావు? ఏ అమ్మాయి దగ్గర ప్రాక్టికల్‌గా ప్రాక్టీస్ చేశావో నిజం చెప్పు?'' అంటూ నిలదీసింది.

''మరదే నీతో తంటా! చీరను అమ్మాయికే కాదు షోకేస్‌లో బొమ్మకు కూడా కట్టొచ్చు'' అంటూ కట్టిన చేత్తోనే చీరను విప్పేశాడు. ఆమెకంతా అర్థమై అందంగా నవ్వింది.

''ఓడిపోయినట్టు ఒప్పుకుంటావా?'' కాలర్ ఎగరేశాడతను.

''పెద్ద గొప్పేలే దానికోసం రెండు రాత్రులు వృధా చేశావు!'' కొంటెగా నవ్వింది.

''ఇక ఒక్క క్షణం కూడా వృధా చేయను'' ఆమెను కౌగిలిలో బంధిస్తూ అన్నాడు.

''మీ జోరును కాస్త తగ్గించండి సారూ! ఇంకా కొన్ని షరతులున్నాయి. వాటిల్ని ఒప్పుకుంటేనే మిమ్మల్ని ముందుకు పోనిచ్చేది'' అతన్ని విడిపించుకుంటూ చెప్పింది.

''షరతులు పెట్టేందుకు ఇదేమన్నా ఫైనాన్స్ అగ్రిమెంటా?'' కోపంగా అన్నాడు.

''ఇదే! ఈ కోపమే తమరు తగ్గించుకోవాలి. ఈ కోపమే చంద్రుడికి మచ్చలా మీకు మైనస్ పాయింటై, మావాళ్ళు నన్ను మీకు ఇచ్చి పెళ్ళి చేసేందుకు వెనకడుగు వేసేలా చేసిందని మీకు తెలుసా? రేపు ఆఫీసులో మీకు ప్రమోషనో మరేదో వచ్చేందుకూ అడ్డురావచ్చు తెలుసా?''

''సరే దేవిగారూ! మీ ఆజ్ఞను శిరసా వహిస్తాము'' సౌమ్యంగా అంటూ ఆమెను దగ్గరగా తీసుకున్నాడు. అతని కౌగిలిలో గువ్వలా ఒదిగిపోయిందామె. అప్పటికే రెండు రోజుల విరహం తన ప్రతాపం చూపనారంభించింది.

ఆ యువజంట సరస క్రీడను కిటికీలో నుంచి చూస్తున్న పున్నమి చంద్రుడు నవ్వుకుంటూ మేఘాల చాటుకు వెళ్ళిపోయాడు.

★ ★ ★

''ఏవండీ! ఆ టై ఎందుకు కట్టుకున్నారు? దీన్ని కట్టుకోండి మీ డ్రస్సుకు సరిగ్గా మ్యాచ్ అవుతుంది'' అంటూ అభిరూప్‌కు టై అందించింది చందన.

అతను తను కట్టుకున్న టై తీసేసి ఆమె ఇచ్చింది కట్టుకున్నాడు. ''అయ్యో! బూట్లు నేను పాలిష్ చేసి పెట్టివుంటే ఇవి వేసుకున్నారేం? అక్కడ వున్నాయి చూడండీ అవి వేసుకోండి'' చెప్పింది.

బుద్ధిగా ఆమె చెప్పినట్టే చేసి- ''ఇది ఫస్ట్ వీక్ కదా బ్యాంకులో రష్ ఎక్కువగా వుంటుంది. నువ్వు పనిలో పడి భోజనం సంగతి మరచిపోకు నేను లంచ్ అవర్‌లో ఫోన్ చేస్తాను. అప్పటికి నువు భోంచేసేసి వుండాలి'' ప్రేమగా భార్యకు జాగ్రత్తలు చెప్పాడతను.

''సరేలెండి అంతా చిన్నపిల్లకు చెప్పినట్టు మరీ చెబుతారు'' ఆమె నవ్వుతూ అతని బైక్ మీద వెనుక కూర్చుని అతని భుజాన్ని పట్టుకుంది. అతను బైక్ స్టార్ట్ చేసి రయ్యిన ముందుకు పోనిచ్చాడు.


కూతురి కాపురం ఎలా వుందో చూద్దామని భయపడుతూ వచ్చిన చందన తల్లిదండ్రులు, వీళ్ళ అన్యోన్య దాంపత్యం చూసి ''హమ్మయ్య'' అని వూపిరి పీల్చుకున్నారు.

అయితే వాళ్ళకు కానీ అభిరూప్ తల్లిదండ్రులకు కానీ తెలియని విషయం ఒకటుంది.

అభిరూప్ చందనలకు పెళ్ళికి ముందే పరిచయం వుంది. ఇద్దరి అభిరుచులు కలిసి ఆ పరిచయం ప్రేమగా మారింది. అయితే లవ్ మ్యారేజ్ అంటే తమ తమ పెద్దోళ్ళు ఇష్టపడరనీ పేరయ్యగారి సహాయంతో అరేంజ్డ్ మ్యారేజ్ నాటకం ఆడీ పెద్దల మనసులను నొప్పించకుండా జీవితంలో ఒకటయ్యారు వాళ్ళు.

అభిరూప్ కోపం గురించి చందన పెళ్ళికి ముందు అతనితో చెప్పేది ''నీ రూపం చంద్రుడిది, కోపం సూర్యుడిది'' అని. దాంతో అతను మరింత కోప్పడేవాడు. ఇప్పుడూ అంటుంది. ''నువ్వు నా గోరువెచ్చని చంద్రుడివి'' అని. ఇప్పుడతను కోప్పడడం లేదు. ఆనందంగా నవ్వుతున్నాడు.

☆



## ప్రియాంకా దూకుడు

**కొంతమంది హీరోయిన్స్ సినిమాలు వారి గురించి చెప్పకనే చెబుతాయి. ఇప్పుడు ఇండస్ట్రీ అంతా 'కిస్మత్'గురించే చర్చించుకుంటున్నారు. అసలు సంగతికొస్తే ఎక్స్‌పోజింగ్ విషయంలో ప్రియాంకా చోప్రా అందరి హీరోయిన్స్ కంటే నాలుగాకులు ఎక్కువే చదివినట్టుంటుంది. కొత్త చిత్రం కిస్మత్ కూడా అందరి అంచనాలకు తగ్గట్టుగానే ఉంటుందిట. త్వరలో ప్రేక్షకుల ముందుకి రాబోతున్న ఈ చిత్రంలో ప్రియాంకా యువతరం గుండెల్లో గుబులు రేపుతుందంటున్నారు. హాట్ హాట్ సన్నివేశాల్లో నటిస్తూ ఈమెకి పోటీగా తయారవుతున్న కొంతమంది హీరోయిన్లు ఈమెని చూసి ఇంకా మారతారేమో అని అంతా ఎదురుచూస్తున్నారు.**